ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, ఫ్రాన్స్ దేశాలు ఒక ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు గోవాలోని పనాజీలో జరిగే 28వ పశ్చిమ ప్రాంతీయ మండలి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

3. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రేపటి నుండి ఈనెల 10 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు.

4. బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

--------------------------------

**PM - SWAMINARAYAN PARIS**

గత కొన్నేళ్లుగా భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య సంబంధాలు కొత్త శిఖరాలను చేరుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ తో కలిసి, ఇరు దేశాలు ఒక ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మిస్తున్నాయని అన్నారు. ఫ్రాన్స్ లోని పారిస్ లో స్వామినారాయణ హిందూ మందిర ప్రారంభోత్సవంలో ప్రధానమంత్రి దృశ్యమాధ్యమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సాంకేతికత, ఏఐ, రక్షణ రంగాల నుండి అంతరిక్షం, వాతావరణ చర్యల వరకు ఇరు దేశాలు కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఇరు దేశాలు ఈ ఏడాదిని 'భారత్-ఫ్రాన్స్

ఆవిష్కరణల సంవత్సరం'గా కూడా జరుపుకుంటున్నాయని ప్రధానమంత్రి అన్నారు. ఫ్రాన్స్‌లో భారత సైనికుల త్యాగాలకు చరిత్ర సాక్ష్యంగా నిలుస్తుందని, ఆ చరిత్ర సామూహిక స్మృతిలో, హృదయాలలో నిరంతరం నిలిచి ఉందని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందలపై రోమైన్ రోలాండ్ రచనలు ఇరు సమాజాలను మరింత దగ్గర చేశాయని ప్రధానమంత్రి అన్నారు.

**BYTE-NARENDRA MODI**

**NSD**

**--------------------------**

**ZONAL COUNCIL MEETING**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు గోవాలోని పనాజీలో జరిగే 28వ పశ్చిమ ప్రాంతీయ మండలి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చలు జరుపుతారు. ఈ సమావేశంలో గోవా, గుజరాత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు, సీనియర్ మంత్రులతో పాటు దాద్రా, నగర్ హవేలీ, డామన్, డయ్యూ ప్రతినిధులు పాల్గొంటారు. కేంద్ర, రాష్ట్రాలను ప్రభావితం చేసే సమస్యలపై చర్చించేందుకు, పరస్పర సహకారాన్ని బలోపేతం చేసేందుకు ఈ మండలి ఒక వ్యవస్థీకృత వేదికను అందిస్తుంది. అనంతరం, అమిత్ షా గోవా పోలీసులకు రాష్ట్రపతి పోలీస్ పతాకాన్ని బహూకరిస్తారు.

**NSD**

**--------------------------**

**POSHAN MAAH**

మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 9వ రాష్ట్రీయ పోషణ మాహ్ 2026 ఎల్లుండి వారణాసిలో ప్రారంభమవుతుంది. ఈ 9వ సంచికను, "హమారీ అంగన్‌వాడీ హమారీ జిమ్మేదారీ" అనే ఇతివృత్తంతో కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి

ప్రారంభిస్తారు. మిషన్ సక్షమ్ అంగన్‌వాడీ, పోషణ్ 2.0 కింద సవరించిన అదనపు పోషకాహార కార్యక్రమం మార్గదర్శకాలతో ఈ ఏడాది ప్రచారం ఊపందుకుంది. ఈ మార్గదర్శకాలు మొదటిసారిగా, SNP మెనూ బోర్డులను తప్పనిసరి చేయడం, అంగన్‌వాడీ నిర్వహణ కమిటీల ఏర్పాటుకు మార్గదర్శకాలను నిర్దేశించాయి. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ కు పునాదిగా సుపోషిత భారత్ ను నిర్మించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో, జాతీయ అభివృద్ధి అజెండాలో పోషణకు కేంద్ర స్థానం కల్పించేందుకు 2018లో పోషణ్ అభియాన్ ను ప్రారంభించారు. ప్రతి సెప్టెంబర్‌లో జరుపుకునే రాష్ట్రీయ పోషణ్ మాహ్, మహిళలు, పిల్లలు, కౌమారదశలో ఉన్నవారిలో పోషణ, ఆరోగ్యం, సంరక్షణపై దృష్టి సారిస్తుంది.

**NSD**

---------------------------

**VP**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రేపు మణిపూర్ రాజధాని ఇంఫాల్ లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా సి.పి. రాధాకృష్ణన్ మోయిరాంగ్, నంబోల్ లో ఉన్న ఐఎన్ఏ మ్యూజియం, జపనీస్ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శిస్తారు. అనంతరం ఉపరాష్ట్రపతి సైనిక్ స్కూల్ ఇంఫాల్ ను సందర్శిస్తారు.

**NSD**

---------------------------

**LUXEMBOURG DEPUTY PM VISIT**

లక్సెంబర్గ్ ఉప ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాల మంత్రి   జేవియర్ బెటెల్ తన అధికారిక పర్యటనకై న్యూఢిల్లీకి చేరుకున్నారు. జేవియర్ ఈరోజు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ తో సమావేశమవుతారని మన విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పర్యటన ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు అవకాశం కల్పిస్తుందని

విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**RAJNATH-SRI LANKA VISIT**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రేపటి నుండి ఈనెల 10 వరకు శ్రీలంకలో అధికారికంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీలంక నాయకత్వంతో ఆయన సంప్రదింపులు జరుపుతారని, కొలంబోలోని ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తారని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే రక్షణ శాఖ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలకు చెందిన సీనియర్ అధికారులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందానికి ఆయన నాయకత్వం వహిస్తారు. శ్రీలంక పర్యటన బలమైన సముద్ర రక్షణ భాగస్వామ్యంతో సహా పరస్పర ప్రయోజనకరమైన రంగాలలో సాంప్రదాయకంగా బలమైన స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరుస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

**REKHA GUPTA - SATYA NIKETAN**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో కలిసి ఈ ఉదయం న్యూఢిల్లీలోని సత్య నికేతన్ ప్రాంతంలో భవనం కూలిన ప్రదేశాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా రేఖా గుప్తా మాట్లాడుతూ... దశాబ్దాల నాటి బహుళ అంతస్తుల భవనం కూలిన ప్రదేశం నుంచి దాదాపు 80 శాతం శిథిలాలను తొలగించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఆరుగురు మరణించారని తెలిపారు. బాధిత విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోందని పేర్కొన్నారు.

**S/B – REKHA GUPTA**

**NSD**

---------------------------

## J&K REACTION

జమ్ము కాశ్మీర్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం  ఈరోజు ప్రారంభమవుతుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో 40 దేశాలకు చెందిన 135 చిత్రాలను ప్రదర్శిస్తారు. ఈ సందర్భంగా కాశ్మీర్ కు చెందిన దర్శకుడు, అవార్డు గ్రహీత ఆరిఫ్ భాషిర్ మాట్లాడుతూ... ఈ ఉత్సవం స్థానిక చిత్రనిర్మాతలకు, దర్శకులకు అంతర్జాతీయ చిత్రాలను చూసేందుకు, ఇతర చిత్రనిర్మాతలతో సంభాషించేందుకు, మాస్టర్-క్లాసులకు హాజరయ్యేందుకు ఒక అవకాశాన్ని కల్పిస్తుందని, తద్వారా వారు చిత్రనిర్మాణ ప్రక్రియను, చిత్రాలను నిర్మించడానికి అవసరమైన వ్యవస్థను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని అన్నారు. సీనియర్ బిజినెస్ జర్నలిస్ట్ హకీమ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ... ఈ ఉత్సవం జమ్మూ కాశ్మీర్‌కు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఆర్థికవేత్తలను తీసుకురాగలదని, తద్వారా పెట్టుబడులను ఆకర్షించి, నిర్మాణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో సహాయపడుతుందని అన్నారు.

**NSD**

---------------------------

## IMD WEATHER

బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాలలో ఈరోజు అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, కర్ణాటక, తమిళనాడులో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పుదుచ్చేరి, కరైకాల్, విదర్భ, ఛత్తీస్గడ్ రాజస్థాన్, అండమాన్ -నికోబార్ దీవులలో ఇలాంటి పరిస్థితులే నెలకొంటాయని తెలిపింది. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

--------------------------

## BIHAR FLOOD

బీహార్ లో గంగానదితో పాటు ఇతర నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తుండడంతో బీహార్ లో వరద పరిస్థితి తీవ్రంగా ఉంది. ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా, సోన్ నది నుంచి కాస్త ఉపశమనం లభించింది. ఇంద్రపురి వంతెన నుంచి నీటి విడుదల 5.54 లక్షల క్యూసెక్కుల నుంచి నిన్న 1.96 లక్షల క్యూసెక్కులకు తగ్గింది. సోన్ నది పట్నా సమీపంలో గంగానదిలో కలవడంతో తగ్గిన నీటి విడుదల దిఘా, గాంధీ ఘాట్‌ల వద్ద ఒత్తిడిని తగ్గించింది.

**NSD**

--------------------------

## BADMINTON - CHINA MASTERS

షెన్‌జెన్‌లో జరిగిన చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్‌లో భారత జోడీ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి పురుషుల డబుల్స్ టైటిల్ ను కైవసం చేసుకున్నారు. నిన్న జరిగిన ఫైనల్ మ్యాచ్ లో భారత జోడీ చైనాకు చెందిన హె జి టింగ్, రెన్ జియాంగ్ యు లను 11-21, 21-13, 21-17 తేడాతో ఓడించి, చైనా మాస్టర్స్ లో భారత్ కు మొట్టమొదటి టైటిల్‌ను అందించింది. టైటిల్ విజయంతో ఈ సీజన్‌లో ఈ జోడీ రెండవ టైటిల్‌ను కైవసం చేసుకుంది. అంతకుముందు సింగపూర్ ఓపెన్ సూపర్ 750లో గెలిచి, థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్ 500లో రన్నరప్ గా నిలిచిన సాత్విక్, చిరాగ్ లు, సెమీఫైనల్స్‌లో మలేషియాకు చెందిన నూర్ మొహమ్మద్ అజ్రిన్ అయూబ్, టాన్ వీ కియాంగ్ లను 21-15, 18-21, 21-11 తేడాతో ఓడించి ఫైనల్‌లో స్థానం సంపాదించారు.

**NSD**

--------------------------

## MIAMI AIR CARGO

అమెరికాలోని మయామి అంతర్జాతీయ విమానాశ్రయంలో నిన్న అమెజాన్ ప్రైమ్ ఎయిర్ కార్గో విమానం ల్యాండింగ్ సమయంలో, రన్‌వే దాటి కూలిపోవడంతో ఐదుగురు మరణించారు, మరో ఐదుగురు గాయపడ్డారు. ప్యూర్టో రికోలోని శాన్ జువాన్ నుండి వస్తున్న, 21 ఎయిర్‌కు చెందిన బోయింగ్ 767-300 విమానం రన్ వే నుండి పక్కకు జారి నేలపై ఉన్న అనేక వాహనాలను ఢీకొట్టింది. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండగా, పైలట్, కో-పైలట్‌తో పాటు, వాహనాల్లో చిక్కుకున్న ఇద్దరిని అత్యవసర సిబ్బంది రక్షించారు.

**NSD**

**--------------------------**

**BISHAL DP-I 07.09.2026**

**REKHA GUPTA - SATYA NIKETAN**

Delhi Chief Minister Rekha Gupta along with Delhi Minister Manjinder Singh Sirsa visited the site of the building collapse in the Satya Niketan area of New Delhi this morning. She took stock of the situation. Talking to the reporters, she said that around 80 per cent of the debris has been cleared from the site of the decades-old multi-storey building. The Chief Minister informed that twelve people have been recovered of which six have died, while six are in stable condition. Ms. Gupta stated that the Government is in touch with the parents of the affected students.

**BYTE - REKHA GUPTA**

The Chief Minister said that the tragic incident resulted due to negligence of owner of the building. She assured that action will be taken against the owner. The Delhi CM added that other such dangerous buildings in the vicinity will be identified and demolished.

**BYTE - REKHA GUPTA**

**https://x.com/ANI/status/2096812433407176902?s=20**

Manjinder Singh Sirsa said that the National Disaster Response Force (NDRF) team is continuously engaged in the operation. Mr Singh said that the Chief Minister has directed the Commissioner and the Chief Secretary to immediately suspend all officials responsible for this matter and to take strict action.

**BYTE - SIRSA**

**https://x.com/ANI/status/2096813332988588077?s=20**

**<><>SAMARTH/RISHU/AKSHIT/1019 HRS**

**SHUKLA MP-II 07.09.2026**

**MIAMI AIR CARGO**

In US, at least five people died and five others injured after an Amazon Prime Air cargo flight overran a runway and crashed while landing at Miami International Airport yesterday. The Boeing 767-300 plane, operated by 21 Air and arriving from San Juan, Puerto Rico, skidded off the runway and struck several vehicles on the ground. Three of the injured are in critical condition, and emergency workers had to rescue the pilot, co-pilot, and at least two people trapped in crushed vehicles. More than 200 rescue workers responded to the scene, where they also had to manage an active fuel leak from the aircraft.

Both Amazon and the Federal Aviation Administration of US has confirmed and they are investigating the cause of the incident, which follows a previous fatal crash involving an Amazon Prime Air contractor in 2019.

**VISHAL/NET/0656**

**SHUKLA MP-I 07.09.2026**

**BIHAR FLOOD**

The flood situation in Bihar remains serious, with the Ganga and several other rivers flowing above the danger mark. However, there is

some relief from the Sone River. Discharge from the Indrapuri Barrage has dropped sharply from 5.54 lakh cusecs on Wednesday to 1.96 lakh cusecs by Sunday afternoon. As the Sone joins the Ganga near Patna, the reduced discharge has eased pressure at Digha and Gandhi Ghat. Floodwaters are now slowly receding, and the situation is expected to improve further. Relief and rescue operations continue in the affected areas, with NDRF and SDRF teams and government boats deployed for assistance.

**DR. SAVITA PAREEK/BIHAR/MAIL/0748**

**BISHAL DP-I 07.09.2026**

**POSHAN MAAH**

The 9th Rashtriya Poshan Maah 2026 will be launched by the Ministry of Women and Child Development in Varanasi on Wednesday. This year's campaign draws momentum from the revised Supplementary Nutrition Programme (SNP) Guidelines under Mission Saksham Anganwadi and Poshan 2.0, which, for the first time, define Hot Cooked Meals and mandate SNP Menu Boards, and guidelines for the establishment of Anganwadi Management Committees.

Guided by the vision of Prime Minister Narendra Modi of a Suposhit Bharat as the foundation of a Viksit Bharat by 2047, Poshan Abhiyaan was launched in 2018 to place nutrition at the centre of the national development agenda. Rashtriya Poshan Maah, observed every September, has since grown into a Jan Andolan that mobilises communities to strengthen nutrition, health and caregiving behaviours among women, children and adolescents.

The 9th edition to be launched by Union Minister of Women and Child Development Annpurna Devi carries this journey forward under the theme "Hamari Anganwadi Hamari Jimmedari", calling upon every citizen to take shared ownership of the Anganwadi Centre as the first point of nutrition, health, care and early learning for the nation's children.

Poshan Maah 2026 will be anchored in five mutually reinforcing themes. The themes include, Dietary Diversity and Adequate Protein, Fresh Hot Cooked Meals at Anganwadi Centres, Community Ownership and Accountability and Nutrition, Early Stimulation and Education for Childhood Development.

**<><>ANUPAM/1107**

**SHUKLA::BK MP-I 07.09.2026**

**ZONAL COUNCIL MEETING (For 0815 Hrs)**

Union Home Minister Amit Shah will chair the 28th meeting of the Western Zonal Council in Panaji today, with key issues concerning the Centre and member States expected to come up for discussion.

**V/C - NIKHIL**

***"Chief Ministers and senior ministers of Goa, Gujarat and Maharashtra, along with representatives of Dadra and Nagar Haveli and Daman and Diu, will participate in the meeting. The Council provides a structured platform to discuss issues affecting two or more States, or the Centre and States together, and strengthen mutual cooperation. Matters requiring coordinated action and those remaining unresolved at the official level can be taken up for consideration. Later, Amit Shah will present the President's Police Colour to Goa Police."***

**NIKHIL UPADHYAY-PANAJI/Goa/MAIL 0811**

**BISHAL DP-I 07.09.2026**

**J&K REACTION**

The International Film Festival of Jammu and Kashmir (IFFJK), to be inaugurated today, is being seen as an opportunity to expose local filmmakers and creative professionals to the wider film industry and create new avenues for investment and employment in the region.

The four-day festival will screen 135 films from 40 countries, providing local filmmakers, artists and technicians an opportunity to engage with diverse forms of international cinema and industry practices.

Award-winning Kashmiri filmmaker Arif Bashir said the festival would provide an oppoortunity to local filmmakers to watch international films, interact with filmmakers and attend master-classes, helping them understand the process of filmmaking and the ecosystem required to produce films.

Senior business journalist Hakeem Irfan said the festival could bring producers, distributors and financiers to J&K, helping attract investment and strengthen production infrastructure. He stressed the need to develop

permanent infrastructure for a sustainable film industry.

Film enthusiast Suhail Ahmad said the festival would expose local filmmakers, artists, writers and technicians to national and international filmmaking practices and help hone their creative skills.

He said it could also encourage youngsters to take up filmmaking and create new employment avenues.

**<><><>ISHFAQ SHAH/SRINAGAR/1136 HRS**

**PM - SWAMINARAYAN PARIS**

Prime Minister Narendra Modi has said that over the past several years, the relationship between India and France has reached new heights. He said, together with President Macron, both countries are building a Special Global Strategic Partnership. Speaking during inauguration of Swaminarayan Hindu Mandir in Paris through video conferencing, Mr Modi said, From technology, AI and defence to space and climate action, both nations are moving forward together with new momentum and renewed energy. He said, both sides also celebrating this year as the India-France Year of Innovation. The Prime Minister said, the India-France Strategic Partnership is special because it rests upon the strong foundation of the longstanding cultural and political connections. He said, history bears witness to the sacrifices of Indian soldiers in France, a history that continues to live in the collective memory and hearts. Mr Modi said, those interested in languages also know the important role French scholars have played in promoting and popularising Sanskrit. He said, the writings of Romain Rolland on Ramakrishna Paramahansa and Swami Vivekananda brought both societies even closer together. The Prime Minister said, from Paris to the Sri Aurobindo Ashram in Puducherry, The Mother’s spiritual journey inspired countless Indian and French seekers. He said, decades ago, Srila Prabhupada Swami also came to France and through ISKCON, he opened a new chapter in the spiritual relationship between India and France. Mr Modi said, today, yoga has also become an important medium of people-to-people connection between India and France. He said, the images from International Yoga Day in front of the Eiffel Tower are a wonderful example of the popularity of yoga in France. He added that now, through the magnificent BAPS Swaminarayan temple, a new chapter is being added to the India-France deep cultural relationship. The Prime Minister said, these days, there is much discussion about the possibilities of

India-France joint ventures. He said, the Swaminarayan Temple has added a new dimension to this possibility as well. He added that this temple is Made in India and Built in France. Mr Modi said, a significant portion of the stone used in the temple was carved in India. He said, India's ancient craftsmanship and talent have now come together with modern engineering in France. The Prime Minister hoped that this temple will stand for centuries as a symbol of cooperation and the immense possibilities that exist between India and France. He said, Swaminarayan temples have always been centres not only of devotion but also of service. Mr Modi expressed confidence that the cultural and spiritual messages that emanate from the temple will benefit people across Europe. He said, the temple will not only enrich the diversity of France, but will also bring renewed energy to the cultural relationship between India and France.

**BADMINTON - CHINA MASTERS**

In Badminton, Indian pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty clinched the men's doubles title at the China Masters in Shenzhen. The Indian duo defeated China's He Ji Ting and Ren Xiang Yu 11-21, 21-13, 21-17 in the summit clash yesterday to secured India's first-ever title at the China Masters. The victory marks the duo's second title of the season. They had earlier won the Singapore Open Super 750 and finished runners-up at the Thailand Open Super 500. Satwik and Chirag booked their place in the final after defeating Malaysia's Nur Mohd Azriyn Ayub and Tan Wee Kiong 21-15, 18-21, 21-11 in the semifinals.